# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 192 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 01 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 192 01-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఏపీ వాసులకు అలర్ట్..
### మూడ్రోజులు భారీ వర్షాలు.!



**అమరావతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక. రాష్ట్రంలో మూడు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురవనున్నాయి. పశ్చిమ బెంగాల్–ఒడిశా తీరాలకు ఆనుకుని వాయువ్య

- తరువాయి 2లో..



### ఎట్టకేలకు బయటకు వచ్చిన
## డొనాల్డ్ ట్రంప్..
### ఆ వార్తలకు ఇక ఫుల్‌స్టాప్!

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై తీవ్ర చర్చ నడుస్తున్నది. అసలు ఆయన బతికే ఉన్నారా? ట్రంప్‌కు ఏమైంది, ఆయన ఆరోగ్యంగా లేరా? అంటూ ఇంటర్‌నెట్‌లో నెటిజన్లు జోరుగా సెర్చ్ చేస్తున్నారు. దీంతో గూగుల్ సెర్చ్, సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్‌గా మారాయి. సామాజిక మాధ్యమాల్లో నిమిషాల వ్యవధిలోనే ఏకంగా 60 వేలకుపైగా పోస్టులు పుట్టుకొచ్చాయి. గ్రోక్ తదితరాల్లోనైతే ఏకంగా 13 లక్షల మందికిపైగా ఈ విషయమై ఆరా తీశారు. 79 ఏళ్ల ట్రంప్ ఆరోగ్యంపై కొన్ని నెలలుగా

- తరువాయి 2లో..

### మార్పు లేకుంటే..
## కఠిన చర్యలు..!
### టీడీపీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక..


**అమరావతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీకి చెందిన 35 మంది ఎమ్మెల్యేలకు తీవ్రమైన హెచ్చరిక జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన ఈ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమై, వారి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం, పార్టీ విధానాలకు కట్టుబడి ఉండకపోవడం వంటి అంశాలపై చంద్రబాబు తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలలో ఎక్కువ మంది కొత్తగా ఎన్నికైనవారే కావడం గమనార్హం.

చంద్రబాబు ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను తీవ్రంగా పరిగణించి పరిష్కరించాలని ఆదేశించారు. పార్టీ ఇమేజ్‌ను మెరుగుపరచడంలో ఎమ్మెల్యేలు కీలక పాత్ర పోషించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైతే రాబోయే ఎన్నికల్లో ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గుర్తు చేశారు. సమావేశం అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేల పనితీరును నిశితంగా పరిశీలిస్తున్నట్లు

- తరువాయి 2లో..



### ఇక మనం పోటీదారులం కాదు,
## భాగస్వాములం...
### ఎస్‌సీవో వేదికగా స్పష్టం చేసిన మోదీ, జిన్‌పింగ్

**ఎస్‌సీవో సదస్సు వేదికగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీ**

**2026 బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్‌ను ఆహ్వానించిన ప్రధాని మోదీ**

భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు సందర్భంగా చైనాలోని తియాంజిన్‌లో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య నెలకొన్న పలు కీలక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. భారత్, చైనాలు పరస్పరం పోటీదారులు కావని, అభివృద్ధిలో భాగస్వాములని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాదాలుగా మారకూడదని వారు బలమైన ఏకాభిప్రాయానికి వచ్చారు. గత ఏడాది (2024) రష్యాలోని కజన్‌లో


- తరువాయి 2లో..

### మీ పని తీరు బాగుంది..
## ఆస్ట్రేలియాకు రండి లోకేష్

**మంత్రి లోకేష్‌కు మరో అరుదైన గౌరవం**

**ఆస్ట్రేలియా ప్రభుత్వ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్(ఎస్‌విపి)లో భాగస్వామ్యం కావాలని ప్రత్యేక ఆహ్వానం**

**ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్**



**అమరావతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ (ఎస్‌విపి)లో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఈ ఆహ్వాన లేఖను లోకేశ్‌కు పంపారు. ఈ లేఖలో, మానవ వనరుల అభివృద్ధి, సాంకేతికత, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా

- తరువాయి 2లో..

### టీటీడీకి భారీ విరాళాలు..
### బర్డ్ ట్రస్టుకు ఒకేరోజు..
## రూ.4 కోట్లు!

**టీటీడీ ట్రస్టులకు వెల్లువెత్తిన విరాళాలు.. వివరాలు వెల్లడించిన ఛైర్మన్**

**టీటీడీ బర్డ్ ట్రస్టుకు ఆర్.ఎస్.బి గ్రూప్ భారీ విరాళం**

**అన్నప్రసాదం ట్రస్టుకు నరసరావుపేట వాసి రూ.10 లక్షల విరాళం**


**తిరుపతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నడిచే వివిధ ట్రస్టులకు విరాళాలు వెల్లువెత్తాయి. ఒకే రోజు ప్రముఖ సంస్థలు, వ్యక్తుల నుంచి కోట్లాది రూపాయలు విరాళంగా అందాయి. ముఖ్యంగా దివ్యాంగులకు సేవలందించే బర్డ్

- తరువాయి 2లో..



### క్వాంటం వ్యాలీ స్థాపనకు..
## రంగం సిద్ధం




**అమరావతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దేశంలోనే మొట్టమొదటి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ స్థాపనకు రంగం సిద్ధమైంది. అమరావతిలో గ్లోబల్ టెక్ దిగ్గజం ఐబీఎం (IBM) ఈ కేంద్రాన్ని వచ్చే సంవత్సరం మార్చిలో ప్రారంభించనున్నట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ వెల్లడించారు. అమరావతి త్వరలో ప్రారంభం కానున్న టెక్ పార్క్‌లో IBM Quantum System-2 ని ఏర్పాటు చేయడానికి ఐబీఎం(IBM-TCS) కలిసి పని చేయబోతున్నాయి. దీని ద్వారా భారత్ క్వాంటం టెక్నాలజీ రంగంలో ముందంజలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐబీఎంకు అమెరికా, జపాన్, దక్షిణ కొరియా, కెనడా, స్పెయిన్‌లలో తొమ్మిది సెంటర్లు ఉన్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో చేరబోతోంది. దీంతో అమరావతి కేవలం రాజధానిగా కాకుండా, భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీకి ప్రధాన హబ్‌గా మారబోతోందన్న అంచనాలు పెరిగాయి. గత సంవత్సరం సీఎం చంద్రబాబు నాయుడు "క్వాంటం వ్యాలీ" ఏర్పాటు చేస్తామని

- తరువాయి 2లో..



### జగన్‌కు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఫోన్...
## నో చెప్పిన వైసీపీ అధినేత

**ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి**

**ఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్**

**అమరావతి ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించకముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని

- తరువాయి 2లో..

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సవరణ బిల్లులకు
## తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదం**


**అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య తీవ్ర వాగ్వాదం**

**గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ చట్టాలే అడ్డంకిగా మారాయన్న సీఎం రేవంత్**

**కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నేతలు**

**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న మార్చి నాటి బిల్లుల ప్రస్తావన**

**రాబోయే ఎన్నికల్లో 42% కోటా అమలు చేస్తామని ప్రభుత్వ హామీ**




**హైదరాబాద్ ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు–2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు–2025లను సభ వాయిస్ ఓటు ద్వారా

- తరువాయి 2లో..

# పెరుగుతున్న పర్యాటకుల తాకిడి లోపిస్తున్న భద్రత

(బాపట్ల జిల్లా న్యూస్ 31,తెలుగు రాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్ర గోవాగా పేరుగాంచిన బాపట్ల సూర్యలంక బీచ్ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశంగా మారింది.. భద్రతాపరమైన అంశాలలో సూర్యాంక బీచ్ ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉన్నది. బాపట్ల సూర్యలంక బీచ్ కు సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు సందర్శించడం పరిపాటిగా మారింది. సుమారు శని ఆదివారం దినాలలో 20 వేల మంది పర్యాటకులు సముద్ర స్నానాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది హైదరాబాదు నుండి వస్తున్నారు. చాలామంది యువకులు మద్యం మత్తులో సముద్రం లోపలికి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం ఇంతకుముందు చూసాం. మరి కొంతమంది యువకులు అలలు తాకిడితో లోపలికి వెళ్లిపోవడం మెరైన్ పోలీసులు వారిని రక్షించడం కూడా చూశాం. అంతా బాగానే ఉంది కానీ పర్యాటకులతో సందడి చేస్తున్న సూర్యలంక బీచ్ లో కనీసం ప్రాథమిక చికిత్స కేంద్రం లేకపోవడం ఎంతో శోచనీయమని బాపట్ల జిల్లా జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పత్రే కోటయ్య అభిప్రాయం వ్యక్తపరిచారు. అంతేకాదు అంబులెన్స్ కూడా ఎప్పుడూ బీచ్ దగ్గర అందుబాటులో ఉండాలని, శని ఆదివారం దినాలలో పోలీస్ కానిస్టేబుల్ సంఖ్య బీచ్ దగ్గర పెంచాలని జిల్లా అధికారులను స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మను డాక్టర్ కోటయ్య కోరారు.

# సమస్యల పరిష్కారానికి చిరునామా పిజిఆర్ఎస్

(బాపట్ల జిల్లా న్యూస్ 31, తెలుగు రాష్ట్రం ప్రతినిధి)



సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టరేట్లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నేడు ఒక ప్రకటన తెలియ జేశారు. సోమవారం కలెక్టర్ వారి కార్యాలయం నందు మరియు ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయల్లో , రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో జరుగుతుందని కలెక్టర్ తెలియ జేశారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని అయన తెలియ జేసారు. అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా కలెక్టర్ తెలిపారు.

# రహదారులు రక్తసిక్తం

## ఏపీలో రోడ్డు ప్రమాదాల ఆందోళనకర గణాంకాలు

**ఆంధ్రప్రదేశ్‌లో 2023వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదయ్యాయి. వీటిలో వాహనాల అతివేగం ప్రధాన కారణంగా గుర్తించబడింది. హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్‌లు ఉపయోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్(%ఖుటవ ఎతీఅజుఅఅస్ర%) చేయడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం వంటి కారణాలతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మొత్తం రాష్ట్రంలో 19,949 ప్రమాదాలు సంభవించగా, 8,137 మంది మరణించడం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఇందులో పురుషులు 6,695 మంది, మహిళలు 1,442 మంది ఉన్నారు.**




**అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రభావం**

ప్రత్యేకంగా అతివేగం వల్లే 17,171 ప్రమాదాలు చోటుచేసుకోగా, దాదాపు 6,889 మంది ప్రాణాలు కోల్పోయారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల 130 ప్రమాదాలు జరిగి 70 మంది మరణించారు. అలాగే సెల్‌ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం కారణంగా 254 ప్రమాదాలు సంభవించాయి. రాంగ్‌రూట్‌లో ప్రయాణం వల్ల 685 ప్రమాదాలు జరిగి 206 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హెల్మెట్(%నవశ్రీఎవ%) లేకుండా బైక్ నడిపిన కారణంగా 2,229 మంది, వెనుక కూర్చున్న వారు హెల్మెట్ లేకపోవడంతో 879 మంది చనిపోయారు. కార్లలో సీటుబెల్ట్ లేకపోవడం వల్ల కూడా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.

**జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు**

ఏపీలో జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగాయి. 8,276 ప్రమాదాల్లో 3,806 మంది మరణించగా, రాష్ట్ర రహదారులపై 4,499 ప్రమాదాలు జరిగి 1,887 మంది మృతి చెందారు. ద్విచక్ర వాహనాలు అత్యధిక ప్రమాదాలకు గురయ్యాయి. 10,415 మంది బైక్ రైడర్లు ప్రమాదాలకు గురై, వారిలో 4,169 మంది మరణించారు. అలాగే పాదచారులు 1,645 మంది, సైకిల్ ప్రయాణికులు 138 మంది, ఆటోల్లో 632 మంది, కార్లు మరియు ట్యాక్సీల్లో 701 మంది, లారీలలో 330 మంది, బస్సుల్లో 109 మంది ప్రాణాలు కోల్పోయారు.

**వాతావరణం, డ్రైవింగ్ లైసెన్స్ లోపం ప్రభావం**



పగటి వేళల్లో ప్రమాదాలు ఎక్కువగా నమోదు అయ్యాయి. మొత్తం 15,525 ప్రమాదాల్లో 6,204 మంది మృతి చెందారు. వర్షం సమయంలో 1,093 ప్రమాదాలు జరిగి 426 మంది ప్రాణాలు కోల్పోయారు. మంచు సమయంలో 1,556 ప్రమాదాలు చోటుచేసుకొని 700 మంది మరణించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినవారు 2,278 మంది ప్రమాదాలకు కారణమయ్యారు. అలాగే ఎల్ఎల్ఆర్ ఉన్న వారు 488 ప్రమాదాలు చేశారు. ఈ గణాంకాలు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

# నల్లా సూర్యచంద్రరావు విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల నివాళి



అమలానపురం ఆగస్టు 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కి. శే స్వర్గీయ శ్రీ నల్లా సూర్యచంద్రరావు 13 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘననివాళులు ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, బిజెపి నాయకులు నల్లా పవన్, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, కౌన్సిలర్ ఎడిదా శ్రీను, RDS ప్రసాద్, కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, మాజీ zptc దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నల్లా సంజయ్, నల్లా అజయ్ మరియు నల్లా సూర్యచంద్రావు గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఏడేళ్లు కనిపించకపోతే మరణించినట్లే..

### కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వండి


### ఉద్యోగి భార్య పిటిషన్ పై.. ఇండియన్ బ్యాంకుకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ ఆగస్టు 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)



21 ఏళ్ల క్రితం భర్త అదృశ్యమై.. క్యాన్సర్ బాధ పడుతున్న మహిళ కేసును సానుభూతితో పరిగణనలోకి తీసుకోవాలని ఇండి యన్ బ్యాంకుకు హైకోర్టు సూచించింది. చట్టప్రకారం ఎవరైనా ఏడేళ్లు కనిపించక పోతే మరణించినట్లేనని, అందువల్ల వారసత్వం కింద ఆమె కుటుంబానికి రావాల్సిన పదవీ తొలగింపు ప్రయోజనాలు చెల్లించాలని, పిటిషనర్ పిల్లల్లో అర్హు లైనవారికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని బ్యాంకుకు ఆదేశాలు జారీ చేసింది. అంతేగాకుండా పిటిషనర్లకు వినతి పత్రంపై చర్యలు తీసుకోకపోవడంపై రూ.50 వేలు జరిమానాగా సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కు చెల్లించాలని ఆదే శించింది. ఖమ్మంకు చెందిన వనపట్ల సుగుణకుమారి వేసిన పిటిషన్ పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి ఈ మేరకు బ్యాంకును ఆదేశించారు.

# టీసీఎస్ కొత్త కార్యాలయం సిద్ధం..





అమరావతి ఆగస్టు 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఒప్పందం కుదుర్చుకున్న ఐటీ కంపెనీ టీసీఎస్. రూ.1370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు టీసీఎస్ ముందుకొచ్చింది. కేటాయించిన భవనాల్లో 100 రోజుల్లో కార్యకలాపాలు ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ చెప్పినట్టుగానే, టీసీఎస్ ఇప్పుడు కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. విశాఖపట్నం మధురవాడ ఐటీ సెజ్‌లో టీసీఎస్ కార్యాలయం సెప్టెంబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుంది. హిల్ నం-3లోని మిలీనియం టవర్స్‌లో టీసీఎస్ నేమ్ బోర్డు ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఉద్యోగ నియామకాలు కూడా ప్రారంభమయ్యాయి. శాశ్వత కార్యాలయం సిద్ధం అయ్యే వరకు బీ బ్లాక్ మొత్తం, అలాగే ఏ బ్లాక్‌లోని 4 నుండి 7వ అంతస్తులు టీసీఎస్ కార్యకలాపాల కోసం ఉపయోగించుకోనుంది.

# 'సేనతో సేనాని' విజయవంతానికి కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు

తెలుగు రాష్ట్రం ప్రతినిధి, ఏలూరు జిల్లా న్యూస్ , ఆగస్టు 31



విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగిన "సేనతో సేనాని" కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుండి విశేషంగా విచ్చేసి పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళ, నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ అందరి ఉత్సాహం, క్రమశిక్షణ, తపన, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత ఈ మహాసభను విజయవంతం చేసింది. పోలవరం నుండి వచ్చిన ప్రతి ఒక్కరి సహకారం, ఆత్మీయత జనసేన శక్తిని మరింత బలపరుస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చూసుకున్న నాయకులకు, కష్టపడి వాహనాలు సమకూర్చినవారికి, వందల కిలోమీటర్ల ప్రయాణం చేసి విశాఖ చేరిన సైనికులకు నా కృతజ్ఞతలు. మీరు చూపిన ఈ త్యాగమే మన పార్టీ భవిష్యత్తుకు పునాది.

# ఏపీ ఇంటర్ విద్యార్థులకు .. ఫిబ్రవరిలోనే పరీక్షలు



అమరావతి ఆగస్టు 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. ఈ సంవత్సరం ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ఫిబవరిలోనే నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రణాళిక రెడీ చేసింది. ఇప్పటి వరకు ఇంటర్ విద్యార్థులకు మార్చిలో పరీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ఈ సంవత్సరం మాత్రం సీబీఎస్‌ఈతో పాటే రాష్ట్రంలో కూడా ఇంటర్ పరీక్షలను ఫిబ్రవరిలోనే నిర్వహించాలని ఏపీ ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఇకపై ఏప్రిల్‌లో కొన్ని రోజులు పాటు ఫస్టియర్ విద్యార్థులకు క్లాసులు నిర్వహించేందుకు గాను.. ఫిబ్రవరిలోనే పరీక్షలు నిర్వహించనున్నారు. అలానే పరీక్షల విధానంలో కూడా భారీ మార్పులు జరిగాయి. గత సంవత్సరం వరకు కూడా ఒకే రోజు అన్ని గ్రూపుల విద్యార్థులకు ఎగ్జామ్ నిర్వహించేవారు. అంటే గతంలో ఎంపీసీ గ్రూపు విద్యార్థులకు ఏదైనా సబ్జెక్ట్ పరీక్ష ఉంటే... అదే రోజు బైపీసీ, ఆర్ట్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు. అయితే ఈ సంవత్సరం అలా ఉండదు. ముందుగా సైన్స్ విద్యార్థులకు వారి గ్రూపు సబ్జెక్ట్‌తో ఎగ్జామ్స్ మొదలువతాయి. రోజుకు ఒక్క సబ్జెక్ట్ పరీక్షే నిర్వహిస్తారు. అంటే ఈ సంవత్సరం ఎంపీసీ అభ్యర్థులకు మ్యాథ్స్ పరీక్ష ఉంటే.. ఆ రోజు ఆ ఒక్క సబ్జక్ట్‌కు సంబంధించిన పరీక్ష మాత్రమే ఉంటుంది. ఇక ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఎంపీసీ విద్యార్థులు కూడా జీవశాస్త్రం చదివే అవకాశం లభించింది. దీంతో ఒకేరోజు రెండు పరీక్షలు రాయడానికి అవకాశం లేదు. అందుకే ఈ సంవత్సరం ఒకే రోజు ఒకే పరీక్ష విధానాన్ని ప్రవేశపెట్టారు. సైన్స్ గ్రూపు సబ్జెక్టులన్నీ పూర్తయ్యాక చివర్లో లాంగ్వేజెస్ పరీక్షలు ఉంటాయి. ఆ తర్వాత ఆర్ట్స్ గ్రూప్ ఎగ్జామ్స్ మొదలవుతాయని తెలిపారు. అలానే ప్రాక్టికల్ పరీక్షలను జనవరిలో నిర్వహించాలా.. లేదంటే ఫైనల్ పరీక్షలు పూర్తయ్యాక పెట్టాలా అనే అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అలానే ఈ సంవత్సరం ఫస్టియర్‌లో అనేక సంస్కరణలు అమలు చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఈ సారి పూర్తిగా ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను అమలు చేస్తున్నారు. అలానే ఎంబైపీసీతో పాటుగా జీవశాస్త్రంతో ఎంపీసీ చదువుకునే అవకాశం కల్పించారు. ఆర్ట్స్ విద్యార్థులు కూడా ఆప్షనల్‌గా సైన్స్ సబ్జెక్టులు.. అలానే సైన్స్ గ్రూపు విద్యార్థులు ఆర్ట్స్ సబ్జెక్ట్స్‌ని ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ దేనికైనా అర్హత సాధించేలా ఇలా సబ్జెక్టులను ఎంచుకునే అవకాశం కల్పించారు. అలానే ఈ ఇయర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ పేపర్ విధానాన్ని కూడా మార్చారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, జీవశాస్త్రం సబ్జెక్టుల పరీక్షలను 85 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. మిగతా 15 మార్కులను రెండో సంవత్సరం ప్రాక్టికల్స్‌కు ఉంటాయి. ఈ ఏడాది అన్ని పేపర్లలో కూడా వన్ మార్క్ ప్రశ్నలను కొత్తగా తీసుకురాబోతున్నారు. అలానే జీవశాస్త్రంలో వృక్షశాస్త్రం 43, జంతుశాస్త్రం 42 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నారు.



## సంచార జాతుల దినోత్సవంలో వెంకటలక్ష్మి

ఏలూరు ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈరోజు ఏలూరులో సంచార జాతుల విముక్తి దినోత్సవ కార్యక్రమంలో ఘంటసాల వెంకటలక్ష్మి గారిని కలిసి వడ్డీ కార్పొరేషన్ ఛైర్పర్సన్ గా పదివి బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపిన సంచార జాతులు, వారి సమస్యలు గురించి వివరిస్తూ వారు చాలా దుర్భరమైన పరిస్థితి లో ఉన్నాము అని వారి పిల్లలకి మంచి విద్య కావాలని అలానే వారికి మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలని.. సంచార జాతులకు కూడా ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.. వారి పరిస్థితి తెలుసుకునేందుకు వెంకటలక్ష్మి గారు వారి నివసిస్తున్న కాలనికి రావాలని మా సమస్యలు పరిష్కరించాలని కోరుకున్నారు.. దానికి సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలని స్థానిక MLA మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా అని భరోసా ఇచ్చిన.. డా. ఘంటసాల వెంకటలక్ష్మి

## జర్మనీలో వరల్డ్ ట్రాన్స్పరెంట్ భారతదేశం రజత పథకం సాధించిన నాగ వాసు నాయుడును సన్మానించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





ఏలూరు ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తరఫున, రజిత పథకం జర్మనీలో జరిగిన world transplant Gamesలో 5KM రేస్ వాకింగ్ లో ( మొత్తం 51 దేశాలు పాల్గొన్నాయి) సెకండ్ ప్లేస్ లో రజత పతకం సాధించిన జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ ఆఫీసర్ సుంకర నాగ వాసు నాయుడు ను అభినందించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ముందు ముందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేసి, సన్మానించారు, క్రీడల్లో ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు మన దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండలం తడికలపూడి పిఎసిఎస్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



పోలవరం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేకరి):

కొంద్రుకోట, వాడపల్లి గ్రామాల్లో వినాయక చవితి ఐదో రోజు సందర్భంగా ఆదివారం కాలనీ వాసులు ఘనంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. పోలవరం మండలంలో పునరావాసం గ్రామాలు కోంద్రుకోట, మాధాపురం, కొత్త మామిడిగొంది, తెల్లవరం, గాజులగొంది, వాడపల్లి, కాలనీ వైపుగా బైరోడ్డు మార్గంలో రేపలివాడ, ప్రగడపల్లి, గ్రామలు రోడ్ లో బయలుదేరి గణపతి పప్పా మోరియా, గణపతి పప్పా మోరియా, గణపతి పప్పా మోరియా నినాదాలతో గోదావరి నది ఒడ్డుకు చేరుకుని గణేష్ భక్తులు పూజ హారతులు నిర్వహించి ఘనంగా గణేష్ నిమజ్జనం చేశారు. అనంతరం పవిత్ర గోదావరి నదిలో తలస్నానాలు ఆచరించి తమ గ్రామాలకు బయలుదేరారు. పట్టిసం గణేష్ నిమజ్జనం కార్యక్రమాలకు వచ్చే భక్తులు పోలవరం డి. ఎస్. పి. ఆదేశాలతో సి.ఐ పర్యవేక్షణలో స్టేషన్ ఎస్.ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో పెర్రీ పాయింట్ వద్ద నిమజ్జన కార్యక్రమాలు చేపడుతున్న గణేష్ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా, ప్రమాద హెచ్చరిక బోర్డులు, బందోబస్తు భద్రతలు మధ్య పోలీస్ సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జారేపల్లి విద్యాసాగర్, మడకం జగన్, పూనెం సత్యనారాయణ, మేడే బొత్త ముక్కయ్య, తమా కన్నాపరాజు, వాడపల్లి, కరకం కుమారి, కొవ్వసి వెంకటస్వామి, కృష్ణమూర్తి, పూనెం జేయేంద్ర, సంఘం మంగ, కుంజం మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంత విద్యార్థులకు నేడు పాఠశాల సెలవు

పి. గన్నవరం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేకరి) :

పి. గన్నవరం మండలంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండుట వలన మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో లంక గ్రామాలైన గంటి పెదపూడి లంక, ఊడుమూడి లంక, బూరుగులంక ప్రాంతానికి చెందిన 327 మంది విద్యార్థులకు నేడు స్థానిక సెలవు ప్రకటించారు. తల్లితండ్రులు వరద ఎక్కువగా ఉండుట వలన తమ పిల్లలను పాఠశాలకు పంపవద్దని, స్థానిక సెలవు ప్రకటించామని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేసారు.

## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు
# పిజిఆర్ఎస్ సేవలు విస్తరణ

ఏలూరు ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) సేవలను సోమవారం 1.9.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సెప్టెంబరు 1వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.



# సైకిల్ స్పీడ్‌కు బేజారెత్తిపోతున్న వైసీపీ





తుని, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


తుని నియోజకవర్గంలో సైకిల్ స్పీడ్ కు వైకాపా బేజారెత్తిపోతోంది. రానున్న స్థానిక ఎన్నికలపై గురిపెట్టిన తెలుగు దేశంపార్టీ ఆకర్ష్ భలే వర్కవుట్ అవుతోంది.పంచాయితీ,మండల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ టార్గెట్ గా గ్రామనాయకత్వాలు అరమరికలు లేకుండా కలిసొచ్చే వారిని కలుపుకుని తెలుగు దేశం తీర్థం ఇస్తున్నారు . తాజాగా తుని మండలం రాపాక నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి.మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య సమక్షంలో వైసీపీకి చెందిన 40కుటుంబాలకు చెందిన వంద మంది తెలుగు దేశం పార్టీలో చేరారు.వీరందరికీ సీనియర్ నేత యనమల రాజేష్ పసుపు కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు రాపాక గ్రామ సీనియర్ నేతలు మంతిన గంగాధర్,గంధం బాపూజీ,ఉండా రాము,గంతగోరు సత్యనారాయణ ఆధ్వర్యంలో కర్రి నానాజీ,గూడిపు గోవిందు,గూడుపు నాగు,గూడుపు అప్పలకొండ,గంట్ల వెంకన్న, ఉమ్మడివరపు లోవరాజు,సుర్ల నాగేశ్వరరావు,పైల నూకరాజు,కోలగాని గోవిందు, గూడుపు రాజు,నేతల రాజబాబు,దండా దేవుడు,మాసా లోవరాజు,మాసా రమణ,త్రిపురాల అజయ్,కాళ్ళ చీటికమ్మ, సహా వంద మంది టీడీపీలో చేరారు ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కాళ్ళ రాంబాబు,కాళ్ళ లోవరాజు,లోకవరపు శ్రీను,కర్రి శ్రీనివాసరావు,గంటల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాహితమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు



తుని, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ప్రజాహితమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో ముందువరుసలో నిలుస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఆరు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయల చెక్కులను 8 మంది లబ్దిదారులకు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య అందజేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న పేదలను అందుకోవడమే కర్తవ్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. శృంగవృక్షంపేట, కృష్ణాపురం, దానవాయిపేట, సీతారామపురం, పాతపెరుమాళ్ళపురం, వెలమ కొత్తూరు,ఎస్ అన్నవరం, ఎన్ సూరవరం గ్రామాలకు చెందిన లబ్దిదారులు ఆయా గ్రామాల నేతల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్నారు







## ఘనంగా ఉదయ్ ఆర్యన్ సన్మానం

భీమవరం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

లండన్ లోని కెన్సింగ్టన్ అండ్ చెల్సియా నగర డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన శ్రీ ఆరేటి ఉదయ్ ఆర్యన్ ని ఈ రోజు ఉదయం భీమవరం శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండపం లో జరిగిన సన్మాన కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ శ్రీ కొయ్యే మోషేను రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం శాసన సభ్యులు శ్రీ పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు ), వైఎస్ఆర్సిపి భీమవరం నియోజకవర్గ సమన్వయకర్త చినిమిల్లి వెంకట్రాయుడు, టిడిపి నాయకులు మెంటే పార్థ సారథి తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## దేశ ప్రజల ఆర్థిక భద్రతలో జీవిత భీమా సంస్థ



**తాడేపల్లిగూడెం, ఆగస్ట్ 31 (తెలుగురాష్ట్రం విలేకరి):**
దేశ ప్రజల ఆర్థిక భద్రత, సేవలో 69 సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థ ఉందని ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ అన్నారు. సెప్టెంబరు 1 బీమా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గడచిన 69 సంవత్సరాలుగా దేశ ప్రజలకు ఆర్థిక భద్రత, ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు చేయూతనిస్తూ ప్రభుత్వ రంగ అగ్రగామి ఆర్థిక సంస్థగా జీవిత భీమా సంస్థ అభివృద్ధి చెందిందన్నారు. 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని జాతి జనుల సేవలో అగ్ర భాగాన ఎల్. ఐ. సి నిలిచిందన్నారు. 1956లో రూ. 5 కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన ఎల్.ఐ.సి ఈనాడు 54 లక్షల కోట్ల ఆస్తులతో ప్రపంచ స్థాయి బీమా సంస్థగా ఉందన్నారు. 40 కోట్ల పట్టాదారులకు కొంగు బంగారంగా సేవలందిస్తోందని బాపయ్యశర్మ తెలిపారు. బీమా ప్రీమియంపై జి.ఎస్.టిని తొలగించాలన్నారు. ఎల్.ఐ.సిని మరింత పటిష్టంగా అభివృద్ధి చేసి, కాలానుగుణంగా ఉద్యోగుల భర్తీ, మౌలికసదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఎల్.ఐ.సి మరింతగా సేవలు అభివృద్ధి చేస్తుందని ఆకాంక్షించారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాతో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు భేటీ

**పోలవరం, ఆగస్టు 31(తెలుగు రాష్ట్రం విలేకరి):**
పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భేటీ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి, అవసరాలు, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ వంటి విషయాలను రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే కూటమి బలోపేతానికి సంబంధించిన వ్యూహాలు, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కూడా ఆత్మీయంగా చర్చించారు.



## పోలవరం వద్ద గోదావరి ఉగ్రరూపం



**పోలవరం, ఆగస్టు 31(తెలుగు రాష్ట్రం విలేకరి):**
ఒరిస్సా, చతీష్ గడ్, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులు కడెం, మంజీర, హరిద్ర, ఇంద్రావతి, మానేరు, ప్రాణహిత, కిన్నెరసాని, శబరి, సీలేరు జలాలతో గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం ఆదివారం ఉదయం 6 గంటలకు పోలవరం ప్రాజెక్టు ఎగువన 32.860 మీటర్లు, 24.230 మీటర్లు స్పిల్ వే నమోదైనట్లు జల వనరుల శాఖ అధికారులు తెలిపారు గోదావరి పోలవరం ప్రాజెక్టులోని అదనంగా వచ్చిన 10,41,846 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. అదనంగా వస్తున్న వరద జలాలు స్పిల్ వే 48 గేట్ల నుండి ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.

## ముగిసిన పోలవరం పనుల పరిశీలన



**పోలవరం, ఆగస్టు 31(తెలుగు రాష్ట్రం విలేకరి):**
పోలవరం ప్రాజెక్ట్ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ను శనివారం అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, జియాన్ఫ్రాన్కో డి.సికో, డేవిడ్ బి.పాల్ సందర్శించారు. నాణ్యత నియంత్రణ పరీక్షల తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాప్-1, గ్యాప్%-%2 నిర్మాణాలపై సమీక్ష జరిపారు. కేంద్ర జలశక్తిశాఖ డిప్యూటీ కమిషనర్ గౌరవ్ సింఘాల్, పిపిఏ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టులో అంతర్జాతీయ నిపుణుల బృందం పర్యటన ఆదివారం రాజమండ్రిలో జరిగిన సమావేశంలో ముగిసింది. శుక్ర, శనివారాల్లో నిపుణులు రీఛార్డ్ డో నెల్లి డీ, సీ కో, డేవిడ్. బి. పాల్ కేంద్ర జల శక్తి శాఖ డిప్యూటీ కమిషనర్ గౌరవ సింఘాల్ తదితరులు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు సేకరించడంతోపాటు గతంలో తీసుకున్న నిర్ణయాల అమలుతీరు పరీక్షించారు.

# వరద బాధితులు రోడ్డెక్కక ముందే ఆదుకోవాలి మండల వైసీపీ నాయకులు



**వి ఆర్ పురం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
వరద బాధితుల సమస్యలపై వి ఆర్ పురం మండలం తహసీల్దార్ ని కలిసి వరదల సమస్య లతో కూడిన మెమోరాండం అందించిన వైసిపి మండల నాయకులు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వరద బాధితులు అంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు. వరద బాధిత ప్రజలు రోడ్డెక్కకముందే బాధితులను ఆదుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు తక్షణమే అందించాలని అధికారులను కోరారు. వైయస్సార్సీపి ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యల కోసం పోరాటం చేయటంలో ముందుంటుందని వారన్నారు. గడచిన వారం రోజుల నుంచి శబరి, గోదావరి వరదలు పోటెత్తి, మండల కేంద్రానికి రాకపోకలు అంతరాయం కలగటంతో పలు గ్రామలైన వద్దేగూడెం, వద్దుగూడెం కాలనీ శ్రీరామగిరి, సీతంపేట చింతరేపల్లి, గుండుగూడెం పత్తిపాక, రామవరం, మారుమూల ప్రాంతాలు పోచవారం, కొల్లూరు, గొందురు తదితర గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని వ్యవసాయ కూలి పనులు లేక తినడానికి తిండి లేక మండల కేంద్రానికి రాలేక నానా అవస్థలు పడుతున్నారు. వరద బాధితులను పట్టించుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం కనపడుతుందని వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, పాడేరు జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ తెలియజేశారు. ప్రస్తుతం గోదావరి సుమారు 50 అడుగులకు చేరువలో మూడవ ప్రమాద హెచ్చరిక కు దగ్గరలో ఉన్నదని ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం వరద బాధితులను పట్టించుకోవడం లేదని వారి బాధలు వర్ణనాతీతమన్నారు. ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వానికి వరద బాధితులపై జాలి, దయ, కరుణ కలగకపోవడం బాధాకరమని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో నలభై ఐదు అడుగుల మేర వరదలు వచ్చినప్పుడు మండలంలోని వరద బాధితులను ఆదుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సాధ్యమైనప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో వరద బాధితులను ఎందుకు ఆదుకోలేకపోతున్నారో ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నాయకులు వరద బాధితులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం వచ్చిన వరదలకు మండలంలో కొన్నిచోట్ల మాత్రమే నిత్యవసర సరుకులు ఇచ్చారని అవి కూడా అరకొర ఇచ్చారని ఎద్దేవా చేశారు. గోదావరి పట్టిన ఇల్లల వరకే నిత్యవసర సరుకులు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సబబు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వచ్చినప్పుడు కార్డుతో సంబంధం లేకుండా, పెళ్లయి కార్డు లేకున్నా కుటుంబంగా పరిగణించి నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత ప్రస్తుత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు బొద్దు సత్యనారాయణ, రాజుపేటఉప సర్పంచ్ ముంజుపు రాము, మండలం నాయకులు వడ్డాణపు రాజారావు, మోడెమ్ నరేష్, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, రాజుపేట కార్యకర్తలు జొన్నాడ నాగేశ్వరరావు, కోట్ల సత్యనారాయణ, గణిత్రి రామకృష్ణ, గూటాల ఫణీంద్ర, ముత్యాల శ్రీరామ్, గూటాల ముత్యాలరావు, సుధాకర్, పెట్ట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ పొలమూరికి "తెలుగు తేజం" అవార్డు



**అంబాజీపేట, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేఖరి)**
పల్నాడు జిల్లా నరసరావు పేట భువనచంద్ర టౌన్ హాలు నందు శ్రీ శ్రీ కళావేదిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట కు చెందిన ప్రముఖ సామాజిక సహజకవి, కవిరత్న వెంకట్ పొలమూరికి " తెలుగు తేజం " అవార్డునిచ్చి ఘనంగా సత్కరించారు. వివిధ సామాజిక అంశాలతో తన కవిత్వం ద్వారా సమాజానికి చక్కని సందేశాలను అందిస్తున్న వెంకట్ పొలమూరిని ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా వెంకట్ పొలమూరి శ్రీ శ్రీ కళావేదిక సంస్థ సీఈఓ డా. కత్తిమండ ప్రతాప్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు భాషా సేవా పురస్కారం అందుకొన్న వెంకట్ పొలమూరిని పలువురు అభిమానులు పుర ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జి. ఈశ్వరీ భూషణం, టి.పార్థసారథి, డా.ఎస్.శాంతిభాయి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వరద బాధితుల పట్ల అంకితభావంతో పని చేయాలి -మండల టీడీపీ నాయకులు

**వి ఆర్ పురం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



శబరి – గోదావరి వరద వలన గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాల ప్రజలు జలదిగ్బంధలో చిక్కుకున్నారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న, అన్ని గ్రామాల వరద బాధిత ప్రజలకు తక్షణమే నిత్యావసరాలు అందించాలని, అన్ని రకాల వైద్యసదుపాయలు కల్పించాలని మండల తహసీల్దార్ వై. సరస్వతిని కలిసి వినతి పత్రం అందజేశారు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. మండల తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నీట మునిగిన వరద బాధితులు అన్ని విధాలుగా ఆదుకోవాలని, వరద బాధితుల పట్ల అధికారులు అంకిత భావంతో పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, ఆచంట శ్రీనివాస్,బొర్రా నరసింహారావు, బీరక ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలని వినూత్న నిరసన

**వి ఆర్ పురం, ఆగస్టు 31 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
మండలంలోని వరద బాధితులను ఆదుకోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు వరద నీటిలో వినూత్న నిరసన చేపట్టారు. శ్రీ రామగిరి, చొక్కనపల్లి గ్రామస్థులు వరద నీటిలో నిలబడి ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణమే నిత్యావసర వస్తువులు అందజేయాలని నినాదాలు చేశారు. గత పది రోజులుగా తమ గ్రామాలు వరదలో నీట మునిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నా పట్టించుకునే వారే లేరని తమ ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం శాసన సభ్యురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వరదలు వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా, తమ గోడును పట్టించుకోవడం లేదని, కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని, వరద బాధిత ప్రజలు వాపోయారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీరామగిరి పంచాయతీ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, తోడం రాజు, సోడే మల్లయ్య, గొర్రె బిక్షం, ఆత్మకూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా శాంతితో పర్వదినాలు జరుపుకోవాలి : కలెక్టర్ నాగరాణి




**భీమవరం, ఆగస్టు 31(తెలుగు రాష్ట్రం విలేకరి):**
కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో స్నేహపూర్వక వాతావరణంలో పర్వదినాలను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మరియు పీస్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాకు ప్రశాంతమైన జిల్లాగా పేరు ఉందని, ఇకముందు కూడా ఇదే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. పండుగ పర్వదినాలను కుల, మతాలకు అతీతంగా స్నేహభావంతో అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు. హిందువుల తొలి పండగ వినాయక చవితి నుండి ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం వినాయక విగ్రహాల నిమర్జన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రశాంత వాతావరణంలో నిమర్జనాలను పూర్తి చేసి గణపతి ఆశీస్సులు పొందాలన్నారు. నిమర్జనం సమయంలో ఎవర్ని ఇబ్బంది పెట్టని విధంగా, గొడవలకు తావు లేకుండా పూర్తి చేయాలన్నారు. వినాయకుల పందిళ్ళలో, నిమర్జనాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లో డీజే సౌండ్ సిస్టం అనుమతి లేదని స్పష్టం చేశారు. ఊరేగింపు సమయంలో హాస్పిటల్స్, మసీదులు వద్ద చాలా తక్కువ సౌండ్ తో మాత్రమే ఊరేగింపులు కొనసాగాలన్నారు. వినాయక పందిళ్ళలో అశ్లీలమైన పాటలు, సినిమా పాటలు వేయకుండా భక్తి పాటలు మాత్రమే వేయాలని సూచించారు. ఇది దైవ కార్యమని మర్చిపోకూడదని భక్తిని పెంపొందించేలా మధురమైన సంగీతంతో దేవుని పాటలు ఉండాలన్నారు. నిమర్జనం సమయాలలో ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా అందరూ సమన్వయంతో కార్యక్రమాల్ని పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మరియు పీస్ కమిటీ వైస్ చైర్మన్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పండగ పరవ దినాలను ప్రశాంత వాతావరణ నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయడం జరిగింది అన్నారు. గణపతి మహోత్సవాలు అందరివి అని, ప్రాంతాలు, కులాలు కులాలవారీగా విని విడిగా చూడవద్దన్నారు. నిమర్జనం ఊరేగింపు సమయంలో ఐదు, పది నిమిషాలు ట్రాఫిక్ అంతరాయం వచ్చిన సహకరించాలని, చిన్న, చిన్న సమస్యలను పెద్దవిగా చేయొద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్, రెవిన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మహోత్సవాలు ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో ఇప్పటికే రెండు దఫాలుగా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎలక్ట్రిసిటీ, ఫైర్, పోలీస్, రెవిన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు తగు ఆదేశాలను జారీచేయడం జరిగింది అన్నారు. అందరూ సమన్వయంతో నిమర్జమాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పర్వదినాలను నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి ప్రారంభమై నాలుగు రోజులు పూర్తయిందని, నేడు సుమారు 500 విగ్రహాలకు నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వినాయక చవితి పందిళ్ళ ఇన్చార్జి విద్యుత్ కారణంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజె సౌండ్ కారణంగా గర్భిణీ స్త్రీలకు అత్యంత ప్రమాదం జరుగుతుందని డీజే లకు అనుమతి లేదన్నారు. నిమర్జనాలకు సూచించిన ప్రాంతాల్లోనే చేయాలని, అక్కడ మాత్రమే బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట పొలాల్లో, త్రాగునీటి వనరులలో వినాయక నిమర్జనలను చేయవద్దని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు మరియు కమిటీ మెంబర్లు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, డీఎస్పీ లు జై సూర్య, శ్రీ వేద, డి.విశ్వనాథ్, డి పి ఆర్ ఓ మరియు కమిటీ కన్వీనర్ టీ.నాగేశ్వరరావు, కమిటీ మెంబర్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతాబాయి, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ రాంబాబు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ మతాల పెద్దలు, ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నన్ను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే వెనక్కి

## దిగ్వేశ్‌తో ఫైట్‌పై నితీశ్ రాణా

**దిల్లీ : దిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నీ హాట్‌హాట్‌గా సాగుతోంది. ప్రస్తుతం నాకౌట్ స్టేజ్‌లో ఉన్న లీగ్‌లో వివాదాలూ తక్కువేం కాదు. ఒకదశలో ఆటగాళ్లు కొట్టుకొనే వరకూ వెళ్లారు. అయితే, వారంతా దేశవాళీ క్రికెటర్లే, అభిమానులకు పెద్దగా తెలియనివారే. కానీ, నితీశ్ రాణా - దిగ్వేశ్ రాఠీ మాత్రం ఐపీఎల్‌లో సుపరిచితులే. రాఠీ తన 'నోట్‌బుక్' సంబరాలతో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు డీపీఎల్‌లో మాత్రం ప్రత్యర్థి క్రికెటర్లపై నోటిదురుసు ప్రవర్తనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. నితీశ్ రాణాతోనూ ఇలాంటి గొడవే పెట్టుకున్నాడు. అయితే, రాణా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఘాటుగా స్పందించాడు. దీంతో వారి మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. చివరికి సహచరులు, అంపైర్లు కలగజేసుకుని పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై నితీశ్ రాణా స్పందించాడు. తనను ఎవరైనా రెచ్చగొట్టేలా చేస్తే వెనక్కి తగ్గనని స్పష్టం చేశాడు.**



"ఇక్కడ సరైన వారు ఎవరు? ఎవరు తప్పు చేశారు..? అనేది విషయం కాదు. అతడు తన జట్టు విజయం కోసం బరిలోకి దిగాడు. నేను కూడా నా టీమ్ కోసం ఆడుతున్నా. అయితే, క్రికెట్ స్ఫూర్తిని నిలిపేలా గౌరవించడం మన బాధ్యత. అతడే తొలుత వాగ్వాదాన్ని ప్రారంభించాడు. అప్పుడు నేనేమీ మాట్లాడలేదు. ఇప్పుడు అక్కడ ఏం మాట్లాడుకున్నామనేది చెప్పను. ఎందుకంటే అది సరైన పద్ధతి కాదు. కానీ, ఎవరైనా నన్ను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే.. నిశ్శబ్దంగా ఉండలేను. నా విషయాల్లో కలగజేసుకునే వారికి.. కేవలం మాటలతోనే కాదు, బ్యాట్‌తోనూ సమాధానం చెప్పగలను. దానికి మంచి ఉదాహరణ డీపీఎల్‌లో ఎలిమినేటర్ మ్యాచ్" అని రాణా వ్యాఖ్యానించాడు.

### నేనెప్పుడూ స్టార్ట్ చేయను..

"ఎవరైనా మొదలు పెడితే ఆగడం వారి చేతుల్లో ఉండదు. ఇప్పటి వరకు నేను చాలాసార్లు పోరాడాను. ఇంతవరకు ఎప్పుడూ తొలుత నేను ప్రారంభించలేదు. ఎవరైనా నన్ను మొదట అంటేనే.. నేనూ స్పందిస్తా. నా తప్పు లేనంత వరకూ పోరాడుతా. ఇదే నా తల్లిదండ్రులు నాకు నేర్పించిన సంస్కారం. నా కోసం నేను ఎంతవరకైనా నిలబడతా. ఇదే విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తా. అనవసరంగా ఎవరిని ఏమీ అనను" అని రాణా స్పష్టం చేశాడు.

# టీ20 టాపర్ అతడే.. తర్వాత ఇద్దరూ మనోళ్లే: సురేశ్ రైనా

**ఆసియా : మరికొద్ది రోజుల్లో ఆసియా కప్ ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌లో జరగనున్న టోర్నీ కావడంతో అంతా ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది పొట్టి కప్ జరగనుంది. ఈ క్రమంలో టీ20ల్లో టాప్-3లో నిలిచే ప్లేయర్లు ఎవరనే దానిపై భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా విశ్లేషించాడు. అందులో ఇద్దరు టీమ్ఇండియా ఆటగాళ్లకు అవకాశం ఇచ్చాడు. టాప్ ఆటగాడిగా మాత్రం దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్‌ను ఎంచుకున్నాడు. భారత్ నుంచి సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మను ఎంపిక చేశాడు.**



"అభిషేక్ శర్మ వాంఖడేలో ఇంగ్లాండ్‌పై సెంచరీ బాదాడు. సూర్యకుమార్ యాదవ్ మైదానం నలువైపులా షాట్లు కొడతాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అత్యంత డేంజరస్ ప్లేయర్లలో అతడొకడు. అలవోకగా సిక్స్‌లు కొట్టడం క్లాసెన్ స్పెషాలిటీ. గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు దక్షిణాఫ్రికా చేరుకోవడంలో అతడిది కీలక పాత్ర. అలాగే ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు" అని రైనా తెలిపాడు.

### క్లాసెన్ సంచలన నిర్ణయం

గతేడాది పొట్టి కప్‌లో సఫారీ జట్టు ఫైనల్‌కు వచ్చింది. టీమ్ఇండియా చేతిలో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. ఆ తర్వాత కొన్నాళ్లకే టీ20లకు క్లాసెన్ వీడ్కోలు పలికాడు. అప్పటికి అతడి వయసు 33 ఏళ్లు. దూకుడుగా ఆడే క్లాసెన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో క్రికెట్ ప్రపంచం షాక్‌కు గురైంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో దక్షిణాఫ్రికా సెమీస్‌కే పరిమితమైంది. ఈ ఏడాది జూన్ 2న అంతర్జాతీయ క్రికెట్‌కూ వీడ్కోలు పలికాడు. కుటుంబంతో గడిపేందుకూ ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. మరోవైపు అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్ కోసం సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం సూర్య భారత టీ20 జట్టు సారథిగా ఉన్నాడు.

# నాయకత్వ నైపుణ్యమే శ్రేయస్‌కు అడ్డంకి..: మాంటీ పనేసర్

**దిల్లీ : శ్రేయస్ అయ్యర్.. ఐపీఎల్‌లో ఒక జట్టును విజేతగా నిలిపాడు. మరొక టీమ్‌ను ఫైనల్‌కు తీసుకొచ్చాడు. బ్యాటింగ్‌లోనూ విలువైన పరుగులు చేశాడు. కానీ, ఆసియా కప్‌లో మాత్రం అతడికి చోటు దక్క లేదు. దానికి కారణం ఏంటో ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు మాంటీ పనేసర్ విశ్లేషించాడు. సీనియర్ క్రికెటర్‌ను తీసుకోవడం కంటే.. యువ ప్లేయర్‌ను మేనేజ్ చేయడం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు సులువవుతుందని పనేసర్ వ్యాఖ్యానించాడు. శ్రేయస్‌లోని 'నాయకత్వ స్కిల్స్' వల్లే అతడికి టీ20 జట్టులో చోటు దక్కడం లేదని అభిప్రాయపడ్డాడు.**



"భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడానికి చాలా కారణాలున్నాయి. అందులో ఒకటి నాయకత్వ పటిమ. సాధారణంగా ఇలాంటి నైపుణ్యం ఉంటే జట్టులోకి తీసుకుంటారు. కానీ, శ్రేయస్‌కు మాత్రం అదే శాపం. ఇప్పటికే టీమ్‌లో సారథి స్థాయి ప్లేయర్లు ఉన్నారు. అదే యువ క్రికెటర్‌ను తీసుకుంటే ప్రధాన కోచ్ గంభీర్ సులువుగా మేనేజ్ చేయగలడు. అందుకే, శ్రేయస్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గుచూపడం లేదు" అని పనేసర్ వ్యాఖ్యానించాడు.

### మూడు జట్లను సిద్ధం చేయొచ్చు

"శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో కెప్టెన్సీ చేపట్టాడు. అదే జాతీయ జట్టుకు అడ్డంకిగా మారింది. నేను మాత్రం అయ్యర్ టీమ్ఇండియాకు ఆడాలని బలంగా కోరుకుంటా. అతడి ఫామ్ తప్పకుండా ఉపయోగపడుతుంది. అతడి టాలెంట్ మాటల్లో వర్ణించలేనిది. ప్రస్తుతం టీమ్ఇండియా అదృష్టం ఏంటంటే.. ఒకేసారి మూడు టీమ్‌లను సిద్ధం చేసి మిగతా దేశాల జట్లతో పోటీపడొచ్చు. అంతటి మంచి క్రికెటర్లు భారత్ సొంతం" అని పనేసర్ వ్యాఖ్యానించాడు.

### రూట్‌కు యాషెస్ కీలకం..

ప్రస్తుతం టెస్టు క్రికెట్‌లో అత్యుత్తమ ఫామ్‌తో రూట్ ఆడుతున్నాడు. ఒకవేళ రానున్న యాషెస్ సిరీస్‌లో సరైన ప్రదర్శన ఇవ్వకపోతే మాత్రం భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పనేసర్ వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లీలా ఇబ్బంది పడటం ఖాయమని పేర్కొన్నాడు. "గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ కోహ్లీ చాలా ఇబ్బందిపడ్డాడు. ఆ తర్వాత ఆటకు వీడ్కోలు పలికాడు. ఇప్పుడు రూట్ విషయంలోనూ ఇదే కీలకం కానుంది. వచ్చే యాషెస్ సిరీస్‌లో రూట్ పరుగులు చేయడంలో ఇబ్బందిపడితే మాత్రం కెరీర్‌కూ కష్టాలు తప్పవు. అప్పుడు కోచ్‌తోపాటు కెప్టెన్‌పై కూడా వేటు పడుతుంది. ఇంగ్లాండ్ టీమ్‌పై తీవ్ర స్థాయిలో ప్రశ్నలు తలెత్తుతాయి" అని పనేసర్ తెలిపాడు.

# అప్పుడు సిరాజ్‌కది '5 స్టార్ జైలు'.. ఎవరూ కలవలేకపోయారు: భరత్ అరుణ్



**దిల్లీ: ఓ వైపు దేశం కోసం టెస్టు అరంగేట్రం చేసే అవకాశం.. మరోవైపు తండ్రి మరణ వార్త.. వీటికి తోడు కరోనా ప్రభావంతో ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల్లో సిరాజ్ ఎదుర్కొన్న మానసిక క్షోభ గురించి మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ వెల్లడించారు. టీమ్ఇండియా తరఫున 2020 డిసెంబర్‌లో సిరాజ్ టెస్టు అరంగేట్రం చేశాడు. అంతకు మూడేళ్ల ముందు పరిమిత ఓవర్ల క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు.**

ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టు సందర్భంగా తొలిసారి సుదీర్ఘ ఫార్మాట్ ఆడాడు సిరాజ్. అయితే.. అంతకు నెల రోజుల ముందే సిరాజ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటికే ఆస్ట్రేలియాకు చేరుకున్న సిరాజ్ సిడ్నీలో ప్రాక్టీస్ చేస్తుండగా విషయం తెలిసింది. కరోనా నేపథ్యంలో స్వదేశానికి రావడానికి వీలు కాలేదు. సహచర క్రికెటర్లు కూడా ప్రత్యక్షంగా కలవలేని పరిస్థితి. ఆస్ట్రేలియా క్రికెట్ కఠిన నిబంధనల నేపథ్యంలో బయో బబుల్‌లో ఉండిపోవాల్సి వచ్చింది. చివరికి జట్టు మేనేజర్ అతికష్టం మీద సిరాజ్‌ను కలిసినట్లు అప్పటి బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ వెల్లడించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సిరాజ్‌కు ఎదురైన పరిస్థితులను తెలిపాడు. ఒక్కడే రూమ్‌లో కూర్చొని బాధపడ్డాడని గుర్తుచేసుకున్నారు.

"నిజంగా అది సిరాజ్‌కు 5 స్టార్ జైలే. రూమ్‌లో ఎవరూ లేరు. ఒక్కడే ఉన్నాడు. మేనేజర్‌కు మాత్రమే ప్రత్యేకంగా అనుమతి రావడంతో సిరాజ్‌ను కలిశారు. ఆ సమయంలో మిగతా వారెవరూ అతడి వద్దకు వెళ్లలేదు. ఫోన్‌లో చాలా సేపు సంభాషించాం. అలాగే వాట్సాప్ కాల్స్‌లోనూ మాట్లాడుకున్నాం. మనిషి పక్కన ఉంటే ఆ భరోసా వేరు. ప్రత్యక్షంగా బాధను పంచుకుంటే తగ్గుతుంది. సహచరుడి భుజంపై చేయి వేసినప్పుడు దొరికే ఓదార్పు ఫోన్లో లభించదు. కానీ, సిరాజ్ మాత్రం చాలా కఠిన పరిస్థితిని ఎదుర్కొన్నాడు" అని భరత్ తెలిపారు.

### ఎలాగోలా పర్మిషన్ తీసుకుందామనిచెప్పా.. కానీ

"స్వదేశానికి తిరిగి వెళ్లి తండ్రిని చివరిసారి చూడాలని నేను చెప్పా. అందుకోసం ఎలాగైనా పర్మిషన్ తీసుకుందామని సూచించా. కానీ, సిరాజ్ అంగీకరించలేదు. ఆస్ట్రేలియాతో టెస్టులో ఆడాలని నిశ్చయించుకున్నాడు. అతడికి వీడియో కాల్ చేసి 'నువ్వు వెళ్లాలని అనుకుంటున్నావా?' అని అడిగాం. అది చాలా దూరం ఉందని, అందుకోసం ఇప్పుడు మమ్మల్ని ఏం చేయమంటావు? అని రవిశాస్త్రి అడిగాడు. అప్పుడు సిరాజ్ స్పందిస్తూ 'నేను ఇక్కడే ఉంటాను. దేశం కోసం టెస్టులు ఆడటం చూడాలనేది నా తండ్రి కల. టెస్టు సిరీస్ కోసం వేచి చూస్తున్నా' అని అన్నాడు. ఆ మాటలకు మేం కదిలిపోయాం. ఇంకేం మాట్లాడలేకపోయాం" అని భరత్ అరుణ్ వెల్లడించారు.

## రాజస్థాన్ రాయల్స్‌తో

# ద్రవిడ్ బంధానికి తెర



**దిల్లీ: ఇప్పటికే ఐపీఎల్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌ను కెప్టెన్ సంజు శాంసన్ వీడుతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో.. ఆ ఫ్రాంచైజీలో మరో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ రాయల్స్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఏడాది కిందటే చీఫ్ కోచ్ పదవిని చేపట్టిన ద్రవిడ్.. ఇంతలోనే తన పదవి నుంచి వైదొలిగాడు.**

ఆటగాడిగా, కెప్టెన్‌గా, డైరెక్టర్‌గా, మెంటార్‌గా, కోచ్‌గా రాయల్స్‌తో ద్రవిడ్‌కు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఐపీఎల్‌లో తొలి మూడు సీజన్లు బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించిన ద్రవిడ్.. 2011 నుంచి మూడు సీజన్ల పాటు రాయల్స్‌కు ఆడాడు. అప్పుడు ఆ జట్టుకు అతను కెప్టెన్ కూడా. ఆటగాడిగా రిటైరయ్యాక ఆ జట్టుకు డైరెక్టర్‌గా, మెంటార్‌గానూ సేవలందించాడు. అయితే ఇండియా-ఎ, అండర్-19 జట్ల కోచ్ కావడం.. ఆపై టీమ్ఇండియా శిక్షకుడిగా మారడంతో చాలా ఏళ్ల పాటు ఐపీఎల్‌కు దూరమయ్యాడు.

నిరుడు టీమ్ఇండియా కోచ్‌గా పదవీ కాలం పూర్తి కావడంతో ఈ సీజన్ ముంగిట రాయల్స్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. కానీ ఏడాది తిరక్కుండానే ఆ పదవిని వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. రాహుల్‌కు ఇంకా విస్తృతమైన బాధ్యతలు ఇవ్వజూపగా.. ఆయన దాన్ని తిరస్కరించాడని 'ఎక్స్' పోస్టులో రాజస్థాన్ రాయల్స్ పేర్కొంది. అయితే జట్టుకు సంబంధించిన అంశాల్లో ద్రవిడ్ పాత్రను పరిమితం చేసే పదవినే అతడికి ఇవ్వజూపారని.. అందుకే అతను తప్పుకొన్నాడని సమాచారం. సంజు స్థానంలో యశస్వి జైస్వాల్ లేదా ధ్రువ్ జురెల్‌ల్లో ఒకరిని కెప్టెన్‌ను చేయాలన్నది ద్రవిడ్ ఆలోచన కాగా.. యాజమాన్యం మాత్రం రియాన్ పరాగ్‌ను సారథిగా ఎంచుకోవాలని చూస్తోందట. ఈ విషయంలోనే అభిప్రాయ భేదాలు తలెత్తి రాయల్స్‌కు రాహుల్ టాటా చెప్పేసినట్లు తెలుస్తోంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక



## ఏందమ్మా జాకీ ఈ పులి వేషం?

అందాన్ని అందంగా ప్రెజెంట్ చేయడం ఒక కళ. ఈ కళలో చాలా ఆరితేరిపోయింది జాక్విలిన్ ఫెర్నాండెజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ బికినీ బీచ్ సెలబ్రేషన్, ముంబైలో ర్యాంప్ వాక్ లు, ఐపీఎల్ సీజన్‌లో డ్యాన్సులు మెరుపులతో ప్రతిసారీ తనదైన ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. ప్రతిసారీ వేదిక ఏదైనా తానే కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఫ్యాషన్ సెన్స్ పరంగా నిరంతరం యువతరంలో స్ఫూర్తి నింపుతూనే ఉంది. తాజాగా జాక్విలిన్ స్పెషల్ ఫ్రాక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. ఇది చూడగానే ఏంటమ్మా ఈ పులి వేషం? అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. జాకీ ఈసారి సేవ్ టైగర్స్ అని నినదిస్తుందా? అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు. అందమైన టైట్ ఫిట్ ఫ్రాక్‌పై టైగర్ ఫోటోలను ముద్రించిన ప్రింటెడ్ డిజైనర్ డ్రెస్ నిజంగా అందరినీ ఆకట్టుకుంది. బ్యాక్ లెస్, షోల్డర్ లెస్ లుక్స్ సహా రకరకాల భంగిమల్లో జాకీ అదిరిపోయే ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషఉట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. నిజమైన టైగర్ అయినా అలా జాక్విలిన్ ముందు నడుచుకుంటూ వెనక్కి తిరిగి చూడాల్సిందే! అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషఉట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. జాక్విలిన్ కెరీర్ మ్యాటర్‌కి వస్తే %-%వెల్ కం బ్యాక్ 3- మినహా చేతిలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. జైలు నుంచే తన ప్రియుడు సుకేష్ చంద్రశేఖర్ చాలా ప్రాజెక్టులు ఆఫర్ చేస్తున్నాడు. కానీ వాటిని జాకీ తిరస్కరిస్తూ పరువు కాపాడుకునే పనిలో పడింది. మరోవైపు జాక్విలిన్ 120కోట్ల పైబడిన నికర ఆస్తులతో రిచెస్ట్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది.

## జాన్వీ కపూర్ చెప్పిన 'పరమ్ సుందరి' కబుర్లు

- 'పరమ్ సుందరి' సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న నటి జాన్వీ
- ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఆసక్తికర ఫొటోలు, వీడియోల పోస్ట్
- సుందరి పాత్రకు ఇష్టమైన విషయాలంటూ అభిమానులతో పంచుకున్న వైనం
- ఏనుగుతో ఫోజులు, శాస్త్రీయ నృత్యంతో ఆకట్టుకున్న బ్యూటీ
- సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో ఉన్న ఫొటో షేర్
- డ్యాన్స్ షోలో తల్లి శ్రీదేవిని గుర్తుచేసుకున్న జాన్వీ కపూర్



తన కొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ప్రమోషన్స్‌లో భాగంగా నటి జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సినిమాలో ఆమె పోషించిన 'సుందరి' పాత్రకు సంబంధించిన కొన్ని ఇష్టమైన విషయాలను అభిమానులతో పంచుకున్నారు. తన నటనతో మంచి ప్రశంసలు అందుకుంటున్న ఈ బ్యూటీ, సినిమా ప్రమోషన్ల కోసం వినూత్నంగా ముందుకు వెళ్తున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో, జాన్వీ కొన్ని ఫొటోలు, వీడియోలతో కూడిన ఒక ఆల్బమ్‌ను పోస్ట్ చేశారు. ఇందులో ఒక ఏనుగుతో నవ్వుతూ ఫోజులివ్వడం, శాస్త్రీయ నృత్య భంగిమలతో ఆకట్టుకోవడం వంటివి ఉన్నాయి. తన సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి దిగిన ఫొటోను, తలలో అందమైన గజ్రా పెట్టుకున్న స్టిల్‌ను కూడా పంచుకున్నారు. కొన్ని చిత్రాల్లో సుందరి పాత్ర గెటప్‌లో నమస్కరిస్తూ, మరికొన్నింటిలో సరదాగా నాలుక బయటపెట్టి చిలిపిగా కనిపించారు. చివరగా, తన ఐప్యాడ్ చూస్తూ సేద తీరుతున్న ఫొటో కూడా ఈ పోస్టులో ఉంది. "సుందరికి ఇష్టమైన కొన్ని విషయాలివే ParamSundari ఇప్పుడు థియేటర్లలో" అని జాన్వీ ఈ పోస్టుకు క్యాప్షన్ జోడించారు. ఇదిలా ఉండగా, 'పరమ్ సుందరి' ప్రమోషన్ల కోసం ఇటీవల 'సూపర్ డ్యాన్సర్ చాప్టర్ 5' అనే డ్యాన్స్ షోకు జాన్వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు. 1991లో వచ్చిన 'లమ్హే' చిత్రంలో శ్రీదేవి చేసిన 'రేజ్ డ్యాన్స్'లో ఎంతటి ఆవేశం, అంతర్గత సంఘర్షణ దాగి ఉన్నాయో ఆమె వివరించారు. ప్రస్తుతం జాన్వీ షేర్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పవన్ బర్త్‌డే స్పెషల్.. 'ఉస్తాద్' టీం నుంచి ఫుల్ మీల్స్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2వ తేదీన జరగనుంది. ఆ రోజు భారీ ఎత్తున సెలబ్రేషన్స్ చేసేందుకు ఫ్యాన్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఓ వైపు రాజకీయాల్లో, ఇటు సినిమాల్లో బిజీగా ఉన్నారు పవన్. అయితే పవన్ చేస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నాలు హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా పవన్ పుట్టినరోజు సందర్భంగా సినిమా ఫ్యాన్స్‌కి ఫుల్‌మీల్స్ ఇచ్చేందుకు సిద్ధమైంది. సెప్టెంబర్ 1వ తేదీన సినిమా నుంచి 'ఫుల్ మీల్స్' పేరుతో ఓ అప్‌డేట్ రానుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. 'రేపు(సెప్టెంబర్ 1న) షాయంత్రం 4.45 గంటలకు ఫుల్‌మీల్స్ ఇస్తున్నాం. మా దర్శకుడు హరీశ్ శంకర్ తాను ఎంతగానో ఇష్టపడే వ్యక్తిని మీ అందరు ఇష్టపడేలా ఎలా చూపిస్తాడో చూడండి. ఈ పుట్టినరోజు స్పెషల్ పోస్టర్‌తో పండగ చేసుకుంటారు" అంటూ సోషల్‌మీడియాలో చిత్ర యూనిట్ ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో పవన్.. హ్యాట్ ధరించి మనకు కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.

## కుమారుడి పుట్టినరోజున.. మహేశ్‌బాబు ఎమోషనల్ పోస్ట్



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు సినిమాల్లో ఎంత బిజీగా ఉంటారో.. కుటుంబంతో కూడా అంతే సమయం గడుపుతుంటారు. సమయం దొరికినప్పుడల్లా కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుంటారు. అయితే ఈసారి మహేశ్ SSMB29 సినిమా షఉటింగ్‌తో బిజీగా ఉన్నారు. దీంతో ఆయన కుమారుడు గౌతమ్ పుట్టినరోజుకు అతడి దగ్గర లేకుండ అయిపోయింది. దీంతో ఆయన కుమారుడి గురించి సోషల్‌మీడియాలో ఎమోషనల్‌గా పోస్ట్ పెట్టారు. 19వ వసంతంలో అడుగుపెడుతున్న గౌతమ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. గౌతమ్ చిన్నతనంలో అతడితో దిగిన ఫోటోని షేర్ చేస్తూ.. "నీ పుట్టినరోజుకి అందుబాటులో లేకుండా పోవడం ఇదే తొలిసారి" అని పేర్కొన్నారు. తన ప్రేమ ప్రతీ అడుగులో గౌతమ్‌తో ఉంటుందని.. అతడు ఎప్పుటికీ ఇలాగే ప్రకాశిస్తూ.. మరింత ఎత్తుకు ఎదగాలి అని మహేశ్ కోరుకున్నారు. ఈ పోస్ట్‌పై మహేశ్‌బాబు అభిమానులు, నెటిజన్లు గౌతమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా, మహేశ్, రాజమౌళితో కలిసి చేస్తున్న సినిమా SSMB29 అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్‌లు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే ఈ సినిమా అప్‌డేట్‌ని విడుదల చేశారు. నవంబర్‌లో ఈ సినిమా టైటిల్‌ని ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమా మూడు షెడ్యూళ్ల షఉటింగ్ పూర్తి చేసుకుంది. కొత్త షెడ్యూల్ నైరోబి, టాంజానియాల్లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


## అల్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను వారి నివాసంలో పరామర్శించారు. అల్లు అరవింద్ మాతృమూర్తి అల్లు కనకరత్నం అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా వారి ఇంటికి వెళ్లి అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు. విషాదంలో ఉన్న అల్లు అరవింద్, అల్లు అర్జున్, ఇతర కుటుంబ సభ్యులతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. అల్లు కనకరత్నం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రాజకీయాల్లో అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ స్వయంగా వచ్చి తమను పరామర్శించడం పట్ల అల్లు అరవింద్, అల్లు అర్జున్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సినీ పరిశ్రమకు చెందిన ఈ రెండు ప్రముఖ కుటుంబాల మధ్య ఉన్న అనుబంధం ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది. నిన్న అల్లు కనకరత్నం భౌతికకాయానికి పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవా నివాళులు అర్పించారు.





## ఆ మార్పుల వల్లే నేను 'హరిహర వీరమల్లు' నుంచి బయటికి వచ్చాను: క్రిష్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'హరిహర వీరమల్లు' చిత్రం నుంచి తాను ఎందుకు తప్పుకోవాల్సి వచ్చిందో ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మరోసారి స్పష్టత ఇచ్చారు. కొన్ని వ్యక్తిగత సమస్యలతో పాటు, కోవిడ్ మహమ్మారి కారణంగా షూటింగ్ షెడ్యూళ్లలో వచ్చిన మార్పుల వల్లే ఈ ప్రాజెక్ట్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. పవన్ కల్యాణ్ అంటే తనకు ఎంతో అభిమానమని, నిర్మాత ఏ.ఎం.రత్నంపై అపారమైన గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. తాను వైదొలిగిన తర్వాత ఈ చిత్రాన్ని జ్యోతికృష్ణ దర్శకత్వంలో పూర్తి చేశారని తెలిపారు. అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రల్లో తాను దర్శకత్వం వహించిన 'ఘాటి' చిత్రం ప్రమోషన్లలో భాగంగా క్రిష్ మీడియాతో మాట్లాడారు.
సెప్టెంబర్ 5న విడుదల కానున్న ఈ సినిమా ఒక అగ్నిపర్వతం లాంటిదని, దానిని ప్రేక్షకులకు అందించడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చింతకింది శ్రీనివాసరావు అందించిన కథతో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సందర్భంగా 'ఘాటి' విశేషాలను పంచుకున్నారు. గంజాయి మాఫియా నేపథ్యంలో సాగే ఈ కథను ఒక మహిళ దృక్కోణంలో చెబితేనే భావోద్వేగాలు మరింత బలంగా పండుతాయని భావించి అనుష్కను ఎంచుకున్నట్లు తెలిపారు. ఒకవేళ ఇదే చిత్రాన్ని ఒక స్టార్ హీరోతో తీసి ఉంటే అందులో కొత్తదనం ఉండేది కాదని, అనుష్క స్టార్‌డమ్, ఆమె గ్రేస్ సినిమా స్థాయిని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. విష్ణుదీప్ పాత్రకు జగపతిబాబు వైఖరి సరిగ్గా సరిపోతుందని భావించి ఆయనను తీసుకున్నట్లు చెప్పారు. సినిమా ప్రమోషన్లలో అనుష్క పాల్గొనకపోవడం పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని, అయితే ఆమె నటన ఈ చిత్రాన్ని తప్పకుండా నిలబెడుతుందని క్రిష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339